

# అమాయకురాలు

-అరుణా జనార్దన్

"ఎంతవరకూ వచ్చారు?" శాంతి నవ్వుతూ ప్రవేశించడంతో వాతావరణం చైతన్యవంతమయింది.

"మా సార్వభౌమ ఓటమి." వెక్కిరింతగా అన్నాడు పాణి. విరిసిన మల్లెలా విశ్మలంగా ఉంది మనసు.

ఉడుక్కున్న విజయ కోపంగా చూసింది. "అదేం కాదక్కా! నీవు అసంపూర్తిగా వదిలిన ఆట పూర్తి చేయకుండా కలిపేశారు బావ, ఎలాగూ ఓటమి తప్పదని. తెలివైనవారు."

"నేనాడి ఓడిపోయేది?" పాణి ప్రశ్నతో, "మరి?" అని రోషంగా తల ఎత్తింది విజయ.

"స్టైలెస్!" బల్ల గుద్ది అరిచింది శాంతి. "ఇరుపక్షాల వైరం ముదిరింది. సంధి చేసగే అవకాశం లేదు. రాజీ విషయం రేపాలోచిస్తాం. నేటికి వాయిదా పడింది కనుక సభ్యులు లేచి టిఫిన్ ఆరగించి, కాఫీ సేవించవలెనని నా కోరిక."

"నా కోరిక ఆ భగవంతుని కృపారసం వల్ల తప్పక నెరవేరుతుంది." ముగ్గురూ ఖుషీగా నవ్వుకున్నారు.

"బావ ఎదురుగా తినడం నాకు సిగ్గు బాబూ! వంటింట్లోకి పోయి తింటా!" లేచింది విజయ. వెళుతూన్న విజయకేసి యాథాలాపంగా చూసిన పాణి శాంతి మాటలకు ఉలికిపడి ఇటు తిరిగాడు.

"విజయను చూస్తూంటే, మరీ మతి పోతోంది కదండీ!"

"ఎవరికి?" భుజాలు తడుము కున్నాడు పాణి.

"మనకి." కిలకిలా నవ్వింది శాంతి. బిడియపడిన పాణి కిమ్మనలేదు. తల దించుకున్నాడు. ఆ బుద్ధావతారాన్ని మరింత బాధించాలని శాంతి ప్రయత్నం. "స్వామీ! చిన్న మనవి."

"ఏమిటో?" చిరునవ్వుతో తల ఎత్తాడు పాణి.

"విజయ సౌందర్యం శాశ్వతమయే మార్గం బోధించనా?"

"వాల్లే." మందలింపుగా చూశాడు పాణి.

నవ్వింది శాంతి. "ఆ మూడు ముళ్ళూ వేసేస్తే సరి సొంత మవు తుంది. ఆ సౌందర్యం శాశ్వతం కాగలదు."

"అసభ్యంగా మాట్లాడకు." కసిరాడు పాణి.

నవ్వుతూ తల ఎత్తింది శాంతి. "తప్పేముంది? అపురూపంగా పెంచు కొన్న అందాల భరిణ కెటువంటి వరు డొస్తాడో ననే నా చింతనా తీరుతుంది; మీ కోరికా నెరవేరుతుంది; మంచి భర్తకై దాని తపసూ సఫలమవుతుంది. కలకాలం ఇద్దరం కలిసే పడుంటాం, మీ పాదాల దగ్గర. ఈ మార్గం ఉభయత్రా శ్రేయోదాయకం."

"శాంతీ!" అరిచాడు పాణి. అతని అరుణ నేత్రాలూ, ఆగ్రహ వాక్కులూ శాంతిపై పనిచేయలేదు.

"ఉడుక్కుంటా రెందుకు?" చివ రిలో కిలకిలా నవ్వుతున్న శాంతి మోము లోని నిర్మలత్వాన్ని గ్రహించి, ప్రశాంత చిత్తుడై పరిహాసమని ఊరట చెందాడు పాణి. క్రమంగా ప్రసన్నుడై తానూ శ్రుతి కలిపాడు.

* * *

బాల భాస్కరుని పసిడి కిరణాలు మృదువుగా స్పృశిస్తున్నాయి. లేమ్మని మెత్తగా మందలిస్తున్నాయి. అయిష్టంగా కదిలి కిటికీ తలుపులు మూశాడు పాణి. గడియారం ఠంగున ఏడుగంటలు కొట్టింది. పాణి కది అశుభంగా గోచరించింది. విసుక్కుంటూ పడుకున్నాడు.

'తెలతెలవారుతూండగా అయిదు గంటలకే మేలుకొలుపు పాడే శాంతి, ఆరయే సరికి లేవకపోతే అపరకాళిలా విజృంభించే శాంతి ఇంతవరకూ ఏమ యింది?' విస్మయం కలిగింది పాణికి. 'ఎంత పని ఉంటే మాత్రం, ప్రాణ నాథుని విస్మరిస్తుందా? పంతంగా అంతు చూడాలి.' బిర్ర బిగుసుకుని పడుకున్నాడు. అర్ధగంట గడిచింది. అలవాటు లేని పడక! నిద్ర పడితేగా? అటూ ఇటూ పొర్లాడు. పరిచయ పద ధ్వని పాణి కదలిక తగ్గించింది. వచ్చింది విజయ! వస్తూనే కంగారుగా—"బావా! తొందరగా లేవండి, బావా!" అంది. ఆశాభంగం కాగా ముసుగు తొలగించి ప్రశ్నార్థకంగా చూశాడు పాణి.

"అక్క కదలటం లేదు, బావా! అసలు లేవలేదు. నా కేదో భయంగా ఉంది." బిక్కమొహంతో ఏడ్పుకు సిద్ధంగా ఉంది విజయ. హతాశుడై లేచాడు పాణి, "ఏమైంది" అంటూ.

"అదే నాకూ అర్థం కావటంలేదు. రాత్రి పడుకునే వేళకి ఏ అస్వస్థతా లేదు. వేకువనే లేచి పనులు చక్కబెట్టుకొనే అక్క, ఆరైనా లేవక పోయేసరికి ఒంట్లో బాగాలేదేమోనని లేచి పలుకరిస్తే చూశాను. ఇప్పుడు వెళ్ళి చూడు నా పేరా, కదలిక లేదు. భయం వేసి ..." చివరి మాటలు పాణి తల కెక్కలేదు. ఒక్క పరుగున చేరాడు శాంతిని. మనిషిలో చలనం లేదు. పాణి ప్రాణాలు ఎగిరిపోయాయి. కాళ్ళు వణికాయి. నడిచాడో, పరుగెత్తాడో తానే



ఎరగని స్థితిలో, మరు నిమిషంలో డాక్టర్ వినాయక్‌ను వెంటపెట్టుకొని వచ్చాడు. శాంతిని పరీక్షిస్తూనే ఆయన పెదవి విరిచారు. "లాభంలేదు, పాణీ! ఆ ప్రాణా లెప్పుడో అనంత వాయువుల్లో కలిసిపోయాయి. మిగిలింది కట్టె. స్లీపింగ్ పిల్స్ వేసుకొని ప్రాణాలు తీసుకుంది శాంతి. ఎందు కిలా చేసింది? మీ రేదైనా తగువు పడ్డారా?" ఆయన ప్రశ్నకు జవాబిచ్చే స్థితిలో లేడు పాణి. కాళ్ల కింది భూమి కంపించగా, నిలువునా వణికిపోతూ మొదలు నరికిన మానులా నేల పడ్డాడు. "అక్కా!" కెవ్వున అరిచి కుప్పలా కూలిపోయింది విజయ. "శాంతి చనిపోయింది." ఈ వార్త రాకెట్‌లా దూసుకుంటూ పోయి గాలి దుమారంలా లాక్కొచ్చి పడేసింది, యావన్మందినీ. నిమిషాలమీద ఊరంతా వ్యాపించింది. ఎక్కడివా రక్కడే ఆగి పోయారు. నిన్న చూసిన వారు, రాత్రి చూసిన వారు—అందరూ ఆశ్చర్యం వ్యక్త పరిచేవారే. అంతా అబ్బురంగా చూడ వచ్చిన వారే. మిసమిసలాడే బంగారు బొమ్మ శాంతి, పరిపూర్ణ ఆరోగ్యంతో కళకళలాడే ఇరువదేళ్ల యువతి అకస్మాత్తుగా, అకారణంగా మరణించడం వింత గొలపడంలో విస్మయ మేముంది గనక? చూడవచ్చిన మానవాళిలో గుసగుసలు ప్రారంభ మయాయి. 'కలిమికి లోటు లేదు. భర్త అనురాగానికి కొరత లేదు. జీవితం నందనవనం. తొలగి పోవలసిన ఖర్మమేమి?' వారి సంశయాత్మక దృష్టి పాణిపై మరలింది. కాని, పాణి ఈ లోకంలో లేడు. వారి అనుమానదృక్కుల కతీతంగా, పూర్తిగా దుఃఖసాగరంలో మునిగిపోయాడు. పాణికి బంధువులు లేకపోయినా ఆప్తులూ, ఆత్మీయులైన మిత్రులూ ఉన్నారు. పాణి కష్టాన్ని వింటూనే రెక్కలు గట్టుకుని వాలారు. అతడిఅవస్థకుకన్నీరు కారుస్తూనే,మరొక వంక విధికార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 'ఆత్మహత్య'గా కేసు పడకుండా చక్క దిద్దారు. శాంతి విధవ మేనత్తకు పెంపుగా మందింది. ఆ సాయంత్రానికి గుండెలు బాదుకుంటూ, ఘొల్లున ఏడుస్తూ వచ్చి చేరింది అన్నపూర్ణమ్మ. ఆమె రాకతో శోక పరితప్త హృద యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. కష్టనష్టాలతో కాలానికి ప్రమేయం లేదు. తన కర్తవ్యాన్ని ఏమాత్రమూ ఏమారదు. మారేది మానవుల జీవితం, వారి జీవితపు విలువలు. అంతకుముందే "అదృష్టవంతుడు పాణి" అని కొని యాడి అసూయ కనపరిచిన కంఠాలే ఇపుడు "దురదృష్టవంతుడు" అని నిట్టూరుస్తున్నాయి. వారి ముగ్గురి దుఃఖానికి అంతు లేదు. వారించే వారు కూడా కన్నీరు విడుస్తున్నారు. "శాంతీ! అమ్మా! నా బంగారు తల్లీ" అంటూ నేలబడి పొర్లిగిలి దుఃఖిస్తున్న అన్నపూర్ణమ్మను ఓదార్చి శవానికి దూరంగా తీసుకు పోయారు.

"శాంతీ! నా శాంతీ!" అంటూ శాంతి మీద పడి పసిపిల్లవాడిలా, హృదయ విదారకంగా రోదిస్తున్న పాణిని బతిమాలి, ప్రస్తుత కర్తవ్యాన్ని సూచిస్తూ ఎలానో లేవనెత్తగలిగారు కానీ; "అక్కా!" అంటూ శాంతి పాదాలు వదలక గుండెలు పగిలేలా విలపిస్తున్న విజయను కదపను ఎవరి తరమూ కాలేదు. తలచి తలచి పరితపించే విజయ శోకం, చూసే రాతి గుండెలు కరిగిస్తోంది. శవ దహన క్రియకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వేళ మించిపోతూంది. డాక్టర్ భార్య జయదేవి చరచరా వచ్చింది. "విజయా! ఏమి టీ వెర్రి? బాగుంది వరస. ఎంత మొత్తుకుంటే మాత్రం ప్రయోజన మేముంది కనక? పోయిన ప్రాణం శరీరాన్ని ప్రవేశిస్తుందా? ఏం చేస్తాం మరి? అన్యాయమే జరిగింది. అందుకని ఏడుస్తూ కూర్చుంటే ఎలా? జరగ వలసినవి చాలా ఉన్నవి. లే." జబ్బ పట్టుకొని లేవనెత్తుతున్న ఆమె కళ్లలోకి కారే కన్నీళ్లతో దీనంగా చూస్తూ, "పిన్నీ, చూశారా? శాంతక్క లేదు, పిన్నీ! న న్నన్యాయం చేసి వెళ్లిపోయింది. లోకంలో ఒంటరిగా వదిలేసింది. శాంతక్క లేకుండా ఎలా బ్రతకను, పిన్నీ! నాకు తల్లీ, తండ్రీ ఎవరూ లేరు" అంటూ వెక్కివెక్కి ఏడవగానే, అంతలావు ఆవిడా భోరుమంది. ఆ పొంగులువారే దుఃఖంపై నీళ్లు చల్లేవా రెవరు? ఆ శోకానికి అంతు లేదు. ఎవరూ ధైర్యంగా ముందుకు రాను సాహసించలేక పోతున్నారు. రూపుదాల్చిన శోకమూర్తిలా ఉంది విజయ. దాదాపు పిచ్చిదై పోయింది. "ఎవరూ నా దగ్గరకు రాకండి. ముట్టుకుంటే వాడి మసై పోతారు. నా గాలి సోకితే భస్మమై పోతారు. పసి తనంలోనే తల్లినీ, పదహారేళ్లయేసరికి తండ్రినీ, తోబుట్టువునూ పొట్ట బెట్టుకున్న రాక్షసిని. మహాపాపిని. చంపేయండి. ఈ అభాగినిని ఆదరించకండి. ఇంత విష మివ్వండి, మింగి చస్తాను. ఈ రంపపుకోత భరించలేను." ఒకటే కాకిశోకం! గుండెలు చిక్కబట్టుకొని నిలుచున్న చూడవచ్చిన వారంతా మంచులా కరిగి నీరై పోయారు. అశ్రువులు అవిరళంగా ప్రవహించాయి.

విజయ ఏడ్చి ఏడ్చి సొమ్మసిల్లిపోయింది. ఇదే అదనుగా ఆమెను లోనికి గొంపోయి, శవ దహనక్రియకు ఉపక్రమించారంతా. [illegible] అయి పడి ఉన్న శాంతి మూర్తీభవించినట్టుగా, ముదితలు నమస్కారా లందుకుంటూ తన గమ్యాన్ని చేరుకుంది. సద్గుణ సౌందర్య రాశిని అగ్నిహోత్రుడు ప్రీతిగా అరిగించాడు. తెలివి తప్పిన విజయ కళ్లు తెరిచేసరికి అంతా పూర్తయింది. తన జీవిత సర్వస్వాన్నీ కోల్పోయి నిర్వీర్యంగా తిరిగివచ్చిన పాణి విజయను గాజు కళ్ళతో చూశాడు. వేదన పొంగి పొర్లింది. విజయ పరిస్థితిని విప్పి చెపుతూ పెద్దలందరూ పెదవి కదపనీయలేదు. పాణిని మరో గదికి నడిపించి, ఏ అఘాయిత్యమూ తలపెట్ట కుండా, కంటికి రెప్పలా కాపాడుతూ చుట్టూ కూర్చున్నారు. కళ్లు మూసుకొని వెనక్కి వాలాడు పాణి. రాత్రి దృశ్యం కదిలింది. 'తొమ్మిది గంటల వరకూ ఉల్లాసంగా తనతో కబుర్లు చెప్పిన శాంతి ఉన్నట్టుండి లోనికి వెళ్లింది.

క్రౌర్యం ఫోటో— భట్నారం ( శ్రీనివాసులు మద్రాసు – 2 )



ప్రవర్తించలేదే? భవిష్యత్తులో ఎన్ని కలలు కన్నారు? ఎన్ని మధురోహలు? తన రంగూ, శాంతి రూపం పుణికి పుచ్చుకొన్న బాబు జనించగానే "రామనాథ్" అనే నామకరణం చేసుకోవాలని, రామనాథం గారి పేరు నిలబెట్టాలనే తమ ఆలోచన. అన్నీ మరిచి అంత త్వరితంగా ఈ నిర్ణయం ఎందుకు చేసుకుంది శాంతి?' ఆలోచిస్తున్న పాణికి నిన్నటి ప్రవర్తన గుర్తుకు రాగానే ఛెళ్ళున వెన్నున చరిచినట్లైంది. 'నిజంగా, నిన్నటితోనే తన అసహ్య ప్రవర్తనకు విసిగి తన అడ్డును తొలగించుకుందా? అయ్యో! అపోహ పడ్డావు, శాంతీ! ఆ దురుద్దేశ్యం ఎన్నడూ లేదు. నీ భర్త మనసు నీకు తెలియదా?' ఆలోచిస్తున్న పాణికి చటుక్కున గుర్తు వచ్చింది, శాంతి డైరీ వ్రాయడం. ఆత్రత పెరిగిపోయింది. గబగబా నడిచి వెళ్ళాడు పాణి. వెదుకుతున్న డైరీ కంటబడగానే, పేదవాడి పాలిటి పెన్నిధిలా ఆనందంగా, ఆత్రతగా అందుకున్నాడు పాణి. ఒక్కొక్క పేజీ చదివేకొలదీ కళ్ళు వెలిగిపోయాయి. మేను మైమరిచింది. 'సాక్షాత్తూ దైవంలా పతిని పూజించిన సాధ్వి శాంతి. ఆ పవిత్ర భావాలు! కమ్మని కలలు! మధురోహలు! మాధుర్యపు తెరలు! విజయపట్ల చూపే ప్రేమానురాగాలు! పాలబుగ్గల పసిపాపను పూలపానుపునందు పవళింపజేసే భావాలు. ఆకాశహర్మ్యాల బంగారు తూగుటుయ్యాలలో సింగారి విజయ! ఓహ్!' పాణి కనులు నీళ్ళతో నిండాయి. మరి ఇక ఆలస్యం భరించలేనన్నట్లు పాణి చకచకా పేజీలు తిప్పాడు. అదే ఆఖరి పేజీ, పాణిచూపు నిలిచింది. జీవితాంతంలోని శాంతి వాక్యాలు! క్రమంగా పాణి వర్ణం వివర్ణమైంది. నిలువునా కంపించిపోతూ నిస్సత్తువగా వాలిపోయాడు పాణి.

* * *

"పాణీ! చూడు, నాయనా, విజయ భోజనం చేయదుట! ఎంత బ్రతిమాలినా వినిపించుకోవడం లేదు." అన్నపూర్ణమ్మ ఆరోపణ వింటూనే నిర్లిప్తంగా లేచి వెళ్ళాడు పాణి. "విజయా! లేచి భోజనం చెయ్యి." శాంతి చనిపోయాక విజయను చూడం అది రెండవసారి. విజయ చూస్తూనే, "బావా!"అని ఘొల్లుమంది. పాణి కళ్ళు నీళ్ళతో నిండాయి. మొండి ధైర్యం కూడగట్టుకొని కఠినంగా పలికాడు: "విజయా! మరీ విపరీతంగా వెర్రి ప్రేమతో క్రుంగి కృశించి పోతున్నావు. పరాయి వాళ పట్ల అంతంత మమకారాలు పెంచుకోరాదు."

"బావా!" అంత దుఃఖంలోనూ తెల్లబోతూ చూసింది విజయ. రుద్ధ కంఠంతో అంది: "ఎవరు పరాయివారు బావా? తలిదండ్రులను మరిపించి మురిపెంగా పెంచిన అక్క పరాయిదా? వింతగా మాట్లాడుతున్నారు. మీకు నేను పరాయిదాన్ననండి. నమ్మ శక్యంగా ఉంటుంది." సూటిగా విసిరిన బాణం గుచ్చుకున్నా లెక్క చెయ్యలేదు పాణి. జలజలా కన్నీరు రాల్చే విజయను చూసి నిర్జీవంగా నవ్వాడు. "విజయా! తనువు చాలించినవా రందరూ బ్రతికి ఉన్నవారికి పరాయివారే. మరీ లోకజ్ఞాన మెరగని పసిదానివి, నీ కర్థం కాదు. విజయా! మన ఊహ తెలిసిన నాటినుండీ చూస్తున్నాం కదా? మరణించిన వారికై ఇంతగా తపించిన వారిని ఎరుగుదుమా? వారికి ప్రేమ లేకనా? మృతులు వారి ప్రాణ సమానులు కాకనా? అదేమీ కాదు. ఆ పరమాత్ముని లీల ప్రకారం, దుఃఖ భారం రోజురోజుకూ తరుగుతూంటుంది. చనిపోయినప్పటి స్థితీ, ఆ ఉడుకూ వెనక ఉండవు. చల్లారతాయి,గుర్తించావో లేదో? అలా కానినాడు ఈ ప్రజానీకమంతా హరించుకుకొనిపోయి భూమి యావత్తూ నిర్జీవంగా,నిర్జనంగా,నిశ్శబ్దంగా ఉండును. పోయిన ప్రాణాలు మిగిలిన వాటిని కొని పోతూంటే. నే చెప్పిన దెంతవరకూ సమంజసమో యోచించు. మరీ బేలగా ప్రవర్తిస్తే ఎలా? లోకా న్ననుసరిస్తూ పోవాలి. లోకం తీ రెరగని అమాయకురాలివి. మరీ వెర్రి ప్రేమతో విలపించే నీ ప్రేమను లోకం అనుమానించే ఆస్కారం కలగనీకు. అనవసర ప్రసక్తి దేనికి? విజయా! ఈ క్షణంనుండీ ఏ పూట భోజనం మానినా, అమితంగా దుఃఖించినా నా మీద ఒట్టే." వచ్చినంత వేగంగానూ తిరిగిపోతున్న పాణికి అన్నపూర్ణమ్మ మాటలు వినిపించాయి. "బావ మాట నిలబెట్టు, తల్లీ!" సున్నితంగా నూరి పోసిన మందు సునిశితంగా విజయ మెదడు చేరింది. శిలాప్రతిమలా చూస్తూండిపోయింది. కాని, క్రమంగా ఇరువురిలోనూ కలిగే మార్పును గమనించి సంతోషభారంతో కదిలిపోయింది అన్నపూర్ణమ్మ. పాణి తన మాట నిలబెట్టాడు. ఆనందించింది. రోజులు జరిగేకొలదీ ఇరువురూ కాస్త కోలుకోసాగారు—ఒకరి మూలంగా మరొకరు. ఫరవాలేదు. అన్నపూర్ణమ్మ ప్రాణం కుదుటపడింది. మనుష్యుల రూపు దాల్చారు. నిటూర్చింది. ఆ రోజు పాణి దగ్గర తన ప్రయాణ విషయం కదిలించింది.

"మరికొన్ని రోజులు ఉండలేరా, పిన్నీ!" అడిగాడు పాణి

"లేదు, బాబూ! ఈసారి వెళ్ళక తప్పదు. రామకృష్ణ కసలు హోటలు తిండి పడదు. ఇన్ని దినాలూ తప్పక ఉన్నాను. వెళ్ళేముందు మీ ఇరువురినీ ఒకటిగా చెయ్యాలని. . ." సంశయాత్మకంగా చూసింది ఆమె.

పాణి ముఖం తెల్లగా పాలిపోయింది. నీరసంగా పలికాడు. "లేదు, పిన్నీ, నా కా ఉద్దేశ్యం లేదు."

అన్నపూర్ణమ్మ నయనాలు ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచాయి. "మరి శాంతి. . ." సందేహిస్తూ ఆగిపోయింది.

"చెప్పండి. మీరు చెప్పదలుచుకున్నది నిస్సంకోచంగా చెప్పవచ్చు. నా క్షేమాన్నాశించే మాతృమూర్తిని అపార్థం చేసుకొనే అవకాశం లేదు." పాణి మాటలతో అన్నపూర్ణమ్మ వదనం దీపశిఖలా వెలిగింది. తృప్తి నిండిన నేత్రాలతో చూసింది. "పెళ్ళికాని పిల్ల నీ సన్నిధిలో మెలగడం మంచిది కాదు. లోకం ఊరుకోదు. మీ వివాహం జరిగేవరకూ విజయను నా దగ్గరే ఉంచుకుందామని అడుగుతున్నాను, బాబూ! మరి నీ మాటలు వ్యతిరిక్తతను వెల్లడి చేస్తున్నాయి." అన్నపూర్ణమ్మ మాటలకు నిట్టూర్చాడు పాణి.

"విజయ నా దగ్గర పదేళ్ల పిల్ల నుండీ చనువుగా పెరిగింది. నాకు సోదరితో సమానం. మీ రా తలపును విడిచి పెట్టెయ్యండి, పిన్నీ! విజయను వివాహం చేసుకొనే ఉద్దేశ్యం ఇప్పుడే కాదు— ఎప్పుడూ లేదు. తప్పదని ఆదేశించకండి. మీకు శతకోటి నమస్కారాలు."

"శాంతి ఆశలు. . ." సందిగ్ధంగా ఆగిపోయిం దావిడ.

"అమాయకురాలు! అలా ఊహించుకుంది. ఆస్తి, అంతస్తులు ఉన్న అందగాడూ, ఉత్తముని నీడ విజయ కివ్వాలని శాంతి ఆశయం. ఎప్పటికైనా ఆమె కోరిక నెరవేరే ప్రయత్నం చేస్తాను."

"పాణీ! శాంతి ఆదేశమే కాదు; సహజంగా ఆలోచించు. తొందరపడుతున్నావేమో? మరీ లోకజ్ఞానం తెలియని మూర్ఖుడివి కాదు. జీవితాంతం ఒంటరిగా మనగలగడం అసాధ్యం. ఏనాటికైనా తోడు కావాలి. ఆ నీడ విజయే ఎందుకు పొందగూడదు? ఆమెపై మోహంలేని మాట వాస్తవమే కావచ్చు. వరస కలిశాక, పరిస్థితులు మారాక ఆమెను చేపట్టడంలో అన్యాయమేమీ లేదు కద? ఉప్పెనలా ఉరికిన పొంగు ఎల్లకాలం నిలవదు. దుఃఖపు తెరలు తొలగి క్రమ జీవితంలో కాలిడిన నీకు లోటు తెలుస్తుంది. ఆలోచించుకో."

"మీ రన్నది యథార్థం. కాని. . ."

పాణి అభ్యంతరాన్ని త్రోసిపుచ్చుతూ అందుకుంది అన్నపూర్ణమ్మ. "సాక్షాత్తూ ఆదిదంపతుల్లా అన్యోన్యంగా మెలిగే మీ జంట దేవునికి కంటకప్రాయమైంది. వేరు చేశాడు. అందుకని జీవితాంతం అలా ఒంటరిగానే కుమిలిపోతావా? ఈనాడు దుఃఖసాగరంలో మునిగిన నీకు విజ్ఞత తెలియదు. వివేకశూన్యుడవి. జ్ఞాననేత్రం విప్పి చూడు. యథార్థం గోచరిస్తుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకొని నిష్ప్రయోజనం. జంట కావాలనే తపన జనించిననాడు, కోల్పోయిన విజయను పొందలేవు కదా."

కృతజ్ఞతగా చూశాడు పాణి. "నా పట్ల మీరు కురిపించే ఆదరాభిమానములకు ఆనందవివశుణ్ణై మూగవాడి నయ్యాను, పిన్నీ! మీ కివే నా ధన్యవాదాలు." నిమిషం ఉండి అన్నాడు: "జీవితపు విలువ గుర్తించిననాడు మీ సలహా తప్పక పాటిస్తాను. ఆనాడు మీరే మీ చేతులతో ఆ శుభకార్యం జరిపించి, తల్లిగా దీవించి పొంగిపోదురు గాని. ప్రస్తుతానికి ఈ ప్రసక్తి తేకండి. విజయను చేజేతులా తండ్రిలా పెంచిన నేను, వివాహమాడటం కాదు— ఆ మాట వింటేనే బాధపడి పోతాను. ఇది ఈ నాటి నిర్ణయం కాదు. జీవితంలో మారదు." నొక్కి వక్కాణించాడు పాణి. అన్నపూర్ణమ్మ మాట్లాడలేదు. ఆలోచిస్తూంది. మదిలో ఏదో ఊహ ఉందని గుర్తించాడు పాణి. చెప్పబోయే విషయానికి ఉపోద్ఘాతంలా మొదలు పెట్టింది అన్నపూర్ణమ్మ. "ఆనాడు నా రూపలావణ్యాలకు మురిసి, పేదింటి పిల్లనైనా కోరి వరించారు రామకృష్ణ తండ్రి. ఆనందంతో అంగీకరించి మా వివాహం జరిపించారు పెద్దలు. తల్లితండ్రులను కోల్పోయిన ఏడాదిలోనే ఆయన తన దగ్గరకు తీసుకు పోయారు. తిరిగీ పుట్టిల్లు చూడనివ్వ లేదు. అంతులేని సుఖసంపదలతో, భోగభాగ్యాలతో తులతూగే నాకు వెనకటి మురికి జీవితం కనుమరుగైంది. కండ్లు పొరలు కమ్మాయి. చెల్లెలి నంటూ ఎంతో ఆప్యాయతతో చూడవచ్చిన

(తరువాయి 70 వ పేజీలో)

---

### ఋణం

భగవంతుని తరవాత మనం ఋణపడేది స్త్రీలకే! కారణం — ఒకటి, జన్మనిచ్చినందుకు; రెండవది, జీవితాన్ని సుఖమయం చేస్తున్నందుకు.

—బాపీ

---

## మారణ ధ్వని

భరతభూమి గుండెలలో ఏదో విపరీత ధ్వని
మరణ భూతముల నెత్తుటి మడుగులలో పాద ధ్వని

రాత్రుల క్రీనీడలలో భయదాగ్నుల ఫెళఫెళ ధ్వని
బాష్పజలధి ఉప్పెన ముంచెత్తిన కేదార ధ్వని

సరిహద్దుల శాద్వలాల పెరకబడిన కన్నులు
మరకతాల నడిబొడ్డుల తరుగబడిన గుండెలు

కెంపులు కెంపులు జ్వాలలు ఊషరక్షేత్రాలు
ముంపులు ముంపులు మానవ రుధిరపు కెరటాలు

మంటలు మంటలు గంటలు
నడయంత్రము లీనాటికి కుపిత రౌద్ర వృషభములు
రంకెలు నెత్తుటి పంటలు
చమూ సమూహము లివుడే ఉగ్ర ప్రమథ నివహములు

ఏ పచ్చని చెట్టుకింద పడుచు పెదల పచ్చి కలలు
ఒక్కసారి చితికి జీవసారము చితి కెక్కిందో?

మన ఎల్లల వెలపట నొక స్వేచ్ఛా సమరోత్సవము
మన మల్లెల దాపట నొక క్రూర ఘోర వ్యాఘ్రము

భరతభూమి గుండెలలో ఏదో విపరీత ధ్వని
మరణ భూతములు నెత్తుటి మడుగు కలచు పాద ధ్వని.

—సోమసుందర్

# అమాయకురాలు

(55 వ పేజీ తరువాయి)

అన్నముందు, నిర్లక్ష్యంగా నా అహంకార దర్పాలు ప్రదర్శించి జంతువులా ప్రవర్తించాను. నా ఇంటికి వెతుక్కుంటూ వచ్చిన అన్నయ్య, నాచే క్రూరంగా అవమానింపబడి ఛీత్కరించుకుంటూ వెళ్లిపోయాడు. తిరిగీ జీవితంలో నా ముఖం చూడలేదు. కంటిపొరలు తొలగి యథార్థాన్ని గుర్తించినా చేసేందుకు ఏమీ లేక క్రుంగిపోయాను. పతి మరణంలో, దుఃఖంతో విలపించే దుర దృష్టదశలోకూడా వాడు నా ముఖం చూడలేదు. చేతులారా చేసుకున్న ఖర్మకి వదిలేశాడు. వ్యాపారంలో లక్షలు గడించాడనీ, కూతురు శాంతి బంగారుబొమ్మ అనీ గాలికబుర్లు విన్నా, గుమ్మంలో అడుగు పెట్టను సాహసించ లేకపోయాను. ముఖాన ఉమ్మి తరిమేందుకు వెనకాడడు అన్నయ్య. వాడి పౌరుషం, పట్టుదలా పూర్తిగా తెలిసి ఉండీ అజ్ఞానంగా ప్రవర్తించి, అనవసరంగా లేని బాధ తెచ్చిపెట్టుకున్నాను. అప్పటికీ ఆశ పోక శాంతిని రామకృష్ణ కివ్వమంటూ దాని పెళ్లిముందు ధైర్యంగా ఉత్తరం వ్రాశాను. వాడి జవాబు—అడిగేందుకు సిగ్గు లేదా? అహంకారి అత్తకు కోడలూ, వ్యసనాల బానిసకి భార్యా కాదని ఖచ్చితంగా వ్రాశాడు. ఆ తరవాత జరిగింది నీకు తెలిసిందే. శాంతి హృదయం నవనీతం కనక, చనిపోయిన తండ్రి ముఖం చూసుకొనే ప్రాప్తం అత్తయ్యకు కలిగించింది. తండ్రి కాలధర్మంతో కుమిలిపోతూకూడా నా సోదరిప్రేమను గుర్తించింది. అప్పట్లో గారాలమూలంగా కాస్త అజ్ఞానంగా తిరిగిన మాట వాస్తవమే కాని, రామకృష్ణ ఇప్పుడు బుద్ధిమంతుడయ్యాడు. రూపమంటావా? మరీ అనాకారి కాడు. మీ కిష్టమైతే విజయను రామకృష్ణ కిస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. ఈ రకంగా బంధుత్వం కలుపుకోవాలని నా పుట్టింటి ఆశ. ఇంతకాలంగా ఈ ఊహ ఉన్నా, ఉద్యోగస్థుడయ్యాక శాంతిని అడగాలనుకొన్నా. వాడికి ఉద్యోగమయింది. కాని అంతలో పరిస్థితులిలా తారుమారవుతా యనుకోలేదు. నా బంగారుతల్లి శాంతి నడియేట్లో వదిలి అందరినీ అన్యాయం చేసి వెళ్లిపోయింది.'' కొంగుతో కన్నీళ్లొత్తుకుంది అన్నపూర్ణమ్మ.

పాణి కాస్సేపు సాలోచనగా చూసి చివరికి అన్నాడు: ''విజయ నడిగి చెపుతాను.''

వెళ్లిపోతూ అంది అన్నపూర్ణమ్మ: ''రేపే నా ప్రయాణం కనక, ఈ రోజే అడిగి తేల్చుకో, నాయనా.''

''అలాగే.'' తల పంకించాడు పాణి.

పూలతోటలో సన్నజాజి పందిరి దగ్గర మోకాళ్ల మధ్య తల ఇరికించుకొని దీనంగా కూర్చున్న విజయ, పరిచయ పదధ్వనివిని తల ఎత్తింది. పాణి గంభీరంగా అడిగాడు: ''ఇల్లంతా వెతికాను. పిన్ని కనిపించరేం?''

''పురాణం వినడాని కెళ్లారు.''

''నీతో మాట్లాడాలి, విజయా, లోపలి కొస్తావా?''

''ఏమిటీ మాట్లాడేది?'' వింతగా చూసి, ''ఫరవాలేదు, ఇక్కడ, చెప్పండి'' అంది విజయ.

పాణి అక్కడున్న సిమెంటు బెంచీపై ఆసీనుడై అన్నపూర్ణమ్మకూ, తనకూ జరిగిన సంభాషణ సారమంతా వినిపించాడు.

వింటూనే వెక్కి వెక్కి ఏడ్చింది విజయ. ''మీకు బరువయ్యానా, బావా? నన్ను వదిలించుకోవా లని తొందరపడుతున్నారా?''

''అవును, విజయా! నా ఆరాటం నీకు తెలియదు. ఎంత వేగం పెళ్లి చేసి పంపిస్తానో అప్పుడే మనశ్శాంతి నాకు. నా ఆత్రత నీకు తెలియదు.''

''బావా!'' బిత్తరపోతూ చూసింది విజయ. పాణి గాంభీర్యం చెక్కుచెదరలేదు.

''అక్క దూరం కాగానే మీకు పరాయి నయ్యాను కదూ! తప్పించుకు తిరిగే మీ ధోరణి నా కర్థమవుతూనే ఉంది.''

చిరాకుగా చూశాడు పాణి. ''వ్యర్థ ప్రసక్తి దేనికి? ఈ వివాహమైనా మనస్ఫూర్తిగా నీ కిష్టమైతేనే. బాగా ఆలోచించుకో. ఇంతకంటే మంచి సంబంధం దొరకవచ్చునేమో కానీ, ఇంతగా తల్లిలా ఆదరించే అత్త మాత్రం అలభ్యం—గుర్తుంచుకో!''

''అసలు నేను పెళ్లే చేసుకోను, బావా!''

చిత్రంగా చూశాడు పాణి.

''వివాహపు తలంపు నా కెంత మాత్రమూ లేదు. అక్కను చూశాక జీవితం పట్ల అనురక్తి పోయి విరక్తి పేరుకుంది. జీవితాంతం ఇలా మీ నీడలోనే నా జీవితం వెళ్లబుచ్చుకోవడమే నా ఆశయం. అంతకు తప్ప నాలో ఏ ఆశలూ, కోరికలూ లేవు.'' మెల్లగా చెప్పింది విజయ.

పాణి మందహాసం చేశాడు. ''అవివాహిత కన్యను ఇంట ఉంచుకొని, లోకోపనింద కాస్కారించే అవివేకిని కాను, విజయా!''

''బావా!'' గద్గద కంఠంతో పలికింది విజయ. ''నా వివాహం చేసి నన్ను పంపించేస్తే ఒంటరివారైన మీ ఆలనా పాలనా చూసే దెవరు? మీ రిచట అక్క తలంపులతో క్రుంగి కృశించిపోతూంటే, నేను భోగభాగ్యాల సుఖించనా? దిగులుతో కుమిలి కుమిలి క్రిగ్గుళ్లే మీ ఉనికి భరించగలనా?''

శూన్యంలోకి చూస్తున్న పాణి వెర్రివాడిలా నవ్వాడు. బొటబొటా కన్నీరు రాలుస్తూ విలపించే విజయ ఆగి, వింతగా, విచిత్రంగా చూసింది.

''నీ దయార్ద్ర హృదయానికి జోహార్లు, విజయా! నీ సానుభూతి నాపై పన్నీటి జల్లుగా కురిసి మదిని పులకింపజేసింది. మనసు మార్చుకున్నాను. వివాహం చేసుకుంటాను.''

''నిజంగా!'' సంభ్రమంగా చూసింది విజయ. వాడిన కలువ విచ్చుకుంది.

''కాని, ఇప్పుడు కాదు — జీవిత సంధ్యలో కావచ్చు. చెప్పలేను.'' విజయ వదనం మ్లానమైంది. చిగురించిన ఆశ వదలలేదు. అవనత వదన అయి మెల్లిగా అంది: ''అంతవరకూ వేచి ఉంటాను, బావా! మీ సన్నిధే నాకు పరమానందం.'' లజ్జాభిమానాలతో కుంచించుకుపోతూ మనసు ముందు పరిచింది మగువ. పాణి పలకలేదు. శూన్యంలోకి నిర్వికారంగా చూస్తూండిపోయాడు. నిమిషాలు గడిచినా అదే మౌనం. విజయలో చిరాకు పేరుకుంది. అసహనంగా అంది: ''మాట్లాడరేం, బావా?''

''నీకు ఎలా విప్పి చెప్పాలా అని ఆలోచిస్తున్నాను.''

''దీనిలో చెప్పేందు కేముంది? ఔను, కాదు — ఏదో ఒకటి సమాధానించవచ్చుగా!''

''చాలా ఉంది, విజయా!''

దెబ్బ తిన్న బెబ్బులిలా చూసింది విజయ. తనంత తాను వలచి వచ్చిన అబల అలుసని ఊరికే అన్నారా? ఆమె మనోభావాలు గ్రహించినవాడిలా నవ్వాడు పాణి. ''తొందరపడకు. నే చెప్పేది సాంతం విను. విజయా! వాంఛలు మరీ తీవ్రతరం కాకూడదు. కోరికలు హద్దు మీరితే ప్రమాదకరమని గుర్తుంచుకో! అలవికాని ఆశలు అల్లుకోనేకూడదు. అలుముకొన్నావా — అనహ్యంగా పెనవేసుకొని, తమ వలయాల్లో చిక్కించుకొని చిత్రవధ చేసి మనిషిని విలువునా నాశనం చేస్తాయి. విషబీజం అంకురించాలే కాని, మొలకెత్తడ మెంతసేపు?''

అయోమయంగా చూసింది విజయ. ''మీరు చెప్పే దేమిటో నా కర్థం కావటం లేదు, బావా!''

"అన్యవసన్నంగా ఉన్న నీకు విషయం అస్పష్టంగా గోచరిస్తుంది. విజయా! నే నాలోచించిన విషయపు లోతులు తరచి చూడు. భావం తేటతెల్లమవుతుంది. విశదీకరించే పని తగ్గి తప్పుతుంది నాకు." ఆ కళ్లు అరవంతంగా, సూటిగా హృదయపు లోతులలో దాచుకొని వాళ్లలా బాధించాయి. ఎందుకో అప్రయత్నంగా ఉలికిపడింది విజయ. వ్యాకులత నేత్రాలు తెరిచి మూగ మోహనంగా చూపులు పరచబోయిన విజయ అదిరి పడింది. 'విజయా!' అంటూ భీకరంగా గర్జించలేదు పాణి. క్రోధారుణిత నేత్రాలు క్రూరంగా చూడలేదు. అయినా, మగరాజును గాంచిన కుందేటి పిల్లలా వణికిపోయింది విజయ. చిరచెమటల ఒళ్లంతా పట్టాయి. ఆమె మనఃకవళికలు గమనిస్తున్న పాణిలో ఎటువంటి చలనమూ లేదు. తన మోములో మారే రంగులూ, శరీరానికి కలిగిన బెదురూ పాణి కంట బడకుండా మరుగుపరచబోయి విశ్వప్రయత్నమూ చేసి విఫలురాలైంది విజయ. శాంతంగా పలికాడు పాణి. "విజయా! కోరి కొరివితో తల గోక్కున్నట్లుంది నీ పని. తెంటికి చెడ్డ రేవడి వయ్యావు. చేజేతులా నీ జీవన వృక్షాన్ని, చల్లని నీడ నొసగి కోరిన కోరికలు చెల్లించే కల్పతరువును నరుక్కొని నిర్భాగ్యురాలి వయ్యావు. గతించినదానికి చింతించి ప్రయోజనమేముంది? విజయా! ఈ విషయమై ఎంత నష్టపోయావో జీవితంలో తలచుకొని కుమిలిపోయే రోజు తెలుస్తుంది. అనురాగ మమకారాల నిలయం మా అత్తయ్య. ఆవిడ నీడ నీకు అన్ని విధాల శ్రేయస్కరం. కష్టసుఖాలలో కన్నతల్లిలా ఆదరిస్తుంది. అంధకార బంధురమైన జీవితంలో ఒక్క బాంధవ్య కిరణం ఆమె మాత్రమే. అవకాశం కోల్పోక వివేకంతో యోచించు. ఇందులో బలవంత మేమీ లేదు. నీవు మనఃస్ఫూర్తిగా అంగీకరిస్తేనే రామకృష్ణతో వివాహం జరుగుతుంది. అయిష్టమైతే, నిదానంగా మరొకరిచేత ఆ మూడు ముళ్లూ వేయిస్తాను. కాని, ఒక్కటి మాత్రం నిజం. వేచి ఉండి వెదికితే ఇంతకంటే మంచి సంబంధమే దొరకవచ్చునేమోకాని, అమ్మను మించిన అన్నపూర్ణమ్మ అత్తగా అలభ్యం. ఆలోచించుకో. అన్ని విధాలా శ్రేయస్కరమైనది నీ వివాహం జరిగాక, నిశ్చింతగా దూర తీరాలకు పారిపోవాలనుకుంటున్నాను. అశాంతితో వేగిన మనసు, మిగిలిన శేషజీవితాన్ని ప్రశాంత వాతావరణంలో గడుపుతుంది. తిరిగి జన్మలో ఈ ఊరు పరిసరాలు చేరేది

ఎల్లరకు మా సంక్రాంతి శుభాకాంక్షలు!

# శ్రీ లక్ష్మీ వీవింగ్ ఇండస్ట్రీస్,

నారసపురం, పల్లడం తాలూకా, కోయంబత్తూరు

ఉత్పత్తిదార్లు :

| | | |
|---|---|---|
| L W. 17100 | కోరా లాంగ్‌క్లాత్ | 48" |
| 9950 | కోరా లాంగ్‌క్లాత్ | 49" |
| L C. 330 | కోరా ఖాదీ | 51" |
| L C. 703 | తెలుపు చేయబడిన మలు | 48" |

ఇంకను అనేకమైన కోరా మరియు తెలుపు చేయబడిన రకములు.

సోల్ సెల్లింగ్ ఏజంట్లు :

## సంగం టెక్స్‌టైల్ ఏజన్సీస్,

6-2, భాష్యకార్లు రోడు తూర్పు, ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు-2.

తంతి : "SANGTEX" ఫోన్ : 32339

ఇండెంటింగ్ ఏజంట్లు :

1. అనంతపురం, కర్నూలు, కడప లకు :
   సి. హనుమంతప్ప, తాడిపత్రి.
2. నెల్లూరుకు :
   శ్రీ సత్యనారాయణ టెక్స్‌టైల్ ఏజన్సీ, కావలి.
3. విశాఖపట్నం, శ్రీకాకుళం, కృష్ణా, హైదరాబాద్ లకు :
   రమణ్‌లాల్ డి. షా, విజయవాడ
4. మైసూరుకు :
   టి. రామయ్య అండ్ బ్రదర్. బెంగుళూరు

OSR



లేదు. అటువంటి పరిస్థితులలో ఆమె తల్లి అన్నాలు నిన్ను అమ్మగా ఆదరించ గలదా? నీమీద నాకు ద్వేషం లేదు. నీ వైరాగ్యమేమికా, వివాహానికి తగని జాలి పుట్టుకొస్తూంది. నీ లావాయు కతకు నద్దొస్తూంది. మా బతుకులు బొమ్మలు ఆడటానికి సూత్రధారివే కాని, నిమిత్తమాత్రులమే. ఇదంతా ఆ జగన్నాటక లీలా సూత్రధారి జగన్నాటకం. నీ దోషం ఏమీ లేదు. నిగ్రహించుకో."

విజయ ముఖంలో కత్తి వాటుకు నెత్తురు చుక్క లేదు.

పాణి విస్తుపోయాడు. విజయ ఒడిలోకి శాంతి డైరీ విసిరి, "నీ ప్రశ్నలకు సమాధానం శాంతి డైరీలో దొరుకుతుంది. ఆఖరి పేజీ చివరి వాక్యాలు చదివితే సమాధానం?" అన్నాడు.

శిలాప్రతిమ చెక్కుచెదరలేదు. విజయలో చలనం లేదు. పాణి అన్నాడు: "సరే. ఆలోచించుకొని రేపు చెప్పినా ఫరవాలేదు. సిగ్గువిడిచి నాతో చెప్పనక్కర లేదు. మనస్పూర్తిగా వివాహానికి అభ్యంతరం లేకపోతే, ఆమెతోబాటు ప్రయాణమై వెళ్ళిపో. మంచి రోజు చూసి లగ్నం పెట్టిస్తాను. అయిష్టమైతే, ఇక్కడే ఉండిపో. మంచి సంబంధం చూసి నీ కోరిక నెరవేరుస్తాను."

చెప్పవలసింది అప్పుచెప్పి గబగబా నడిచి వెళ్ళిపోయాడు పాణి.

పాలిపోయిన విజయ క్రమంగా రక్తం పుంజుకుంది. మనిషిలో చైతన్యం కావల్నా. వేలాడిపోయిన కరములు జీవాన్ని పుంజుకొని డైరీ పేజీలు తిప్పాయి. డైరీ ఆఖరి పేజీ చివరి పంక్తులు...జీవితాన్ని తారుమారు చేసిన పలుకులు! అల్లిబిల్లిగా అలుముకొని అశ్రు నయనాల కవకతవకగా ఉన్నాయి అక్షరాలు. అతి ప్రయత్నం మీద చదవగలిగింది విజయ. 'ఆయన ఈ రోజు మరీ విపరీతంగా చలించిపోయారు. విరబూసిన పూలు ఏ డెందాన్ని కదిలించవు. కవ్వించవు. అందం ఆకర్షణీయమైనది. తప్పేముంది? ఆయన అంతర్యం మరసి కొంటెగా అడిగాను—"విజయను వివాహమాడరాదా?" అని. ఉగ్రరూపం దాల్చారు. తట్టుకోలేక తల గుండెల్లో ముంచేశాను. ఏ పూర్వజన్మ పుణ్య ఫలమో — అనురాగమూర్తిని పతిగా పొందాను. ఈ విషయం విజయకి చెప్పా! అది ఒకటే నవ్వు. పళ్ళి గదుస్తాయి. ఊరుకుంటుందా? ఏదో మంచి ప్లాను వేసింది. నాచేత ఉత్తరం వ్రాయించి ఆయన బట్టలపై మడతలో పెట్టించింది. పైగా ఈ విషయం చూచాయగా బావగారికి కేవలమాత్రం తెలియరాదని లంకలే కాదు, ఒట్టు కూడా వేయించుకుంది. పళ్ళి చిలిపి. చిన్న గమ్మత్తు చేస్తుందిట! ఏం చేస్తుందో వేచి చూడాలి మరి? ఈ రోజు ఏమిటో అనిర్వచనీయమైన ఆనందం. ఏదో తెలియరాని హాయి.'

చదివిన బొమ్మలో చలనం లేదు. రాతి బొమ్మ గాజు కళ్ళు ఆ రాత్రిని తిరగేశాయి. "పడుకోరాదా?" అంటూ ప్రవేశించిన శాంతిచేత, స్లీపింగ్ పిల్స్ కలిపి ఉంచిన పాలు బలవంతాన, ఒట్టు పెట్టి, గారాలు కురిసి తాగించింది విజయ. "నా కెందుకే అలవాటులేని పాలు?" విసుక్కుంటూ, చెల్లెలి మారాము చూసి మురిసిపోతూ ఆనందంగా తాగేసింది శాంతి. దృశ్యం కదిలి విజయను కదిలించింది. శాంతి డైరీ వ్రాస్తుందనే విషయం లీలగా కూడా ఊహించని వెర్రి విజయ, మతి పోయినదానిలా శూన్యంలోకి చూస్తూ ఉండిపోయింది.

అరుణకిరణుడు అస్తమించాడు. తన ఉద్యోగ ధర్మం పూర్తి కాగానే ఇంటికి బయలు దేరాడు. సంజ చీకట్లు అలుముకున్నాయి. కలకూజితాలతో పక్షులు గూటికి బయలు దేరాయి. అన్నపూర్ణమ్మ వెదుక్కుంటూ వచ్చి, విజయను మందలించి తీసుకుపోయింది. ఆ రాత్రి ఎవరూ చూడని వేళ, ఆ డైరీ ఆఖరి పేజీ, తనని దోషిగా, ద్రోహిగా నిరూపించిన పేజీ కసిగా చించి ముక్కలు చేసింది విజయ. 'బావలోని నిజం బయటికి రాదు. మరెవరికీ తెలియదు. తానొక హంతకినని తెలిస్తే ఏ వరుడూ తన మెడను తాళి కట్ట నుంకించగలడా! చివరికి అత్తయ్యకు తెలిసినా వెలి వేసేస్తుంది. భగవాన్!' ఇలాగా ముసురుకొనే ఆలోచనలు తరిమినా వెన్నంటుతూనే ఉన్నాయి. విజయ రాత్రంతా జాగరణ చేసింది.

మరునాడు అన్నపూర్ణమ్మ వెంట బయలుదేరుతున్న విజయను చూసి తప్పినా నిట్టూర్చాడు పాణి. ముసుగు తిరిగి జీవితంలో విజయ రూపం దూరమైంది. ★